క్లుప్తంగా

ఎండీఎం కార్మికుల నిరసన



బోధన్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు మధ్యాహ్న భోజన పథకం కార్మికులు మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు ఎదుట నిరసన తెలిపారు. కార్యలయ అధికారులకు వినతిపత్రం అందించారు. నాయకుడు నీరడి భూమయ్య, రూప, స్వరూప, పుష్ప, రమణమ్మ, సుభద్ర, సుశీల, శశికళ, ధర్మేందర్ పాల్గొన్నారు.

భగవద్గీత గ్రంథాల పంపిణీ



రెంజల్(బోధన్): మండలంలోని కందకుర్తి రామాలయంలో సోమవారం రాత్రి భగవద్గీత గ్రంథాలను మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానేందర్ పంపిణీ చేశారు. రెంజల్ ఎస్సై ఉదయ్‌కుమార్, ఉప సర్పంచ్ యోగేశ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం



రెంజల్(బోధన్): ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకుంటేనే ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ లోలపు రజని, ఎంపీడీవో శంకర్ పేర్కొన్నారు. రెంజల్‌లోని రైతువేదికలో మంగళవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పోషణమాసోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. సర్పంచ్ మర్ల రమేశ్‌కుమార్, జెడ్పీటీసీ విజయ, సీడీపీవో జానకి ఉన్నారు.

ఇంటింటికీ బీజేపీ ప్రచారం



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలో మంగళవారం బీజేపీ నాయకులు, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డి ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల పేరిట బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. నాయకులు వడ్డి మోహన్‌రెడ్డి, సుధాకర్‌చారీ, శ్రీధర్, మాసిని వినోద్, బాలరాజు, గంగాధర్, వాసు, పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

బోధన్‌టౌన్(బోధన్): జక్రాన్‌పల్లి గ్రామంలో దళిత యువతిపై దాడికి పాల్పడిన నిందితులను పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మిగారి భూమయ్య డిమాండ్ చేశారు. ఘటనపై పట్టణంలో మంగళవారం వారు నిరసన వ్యక్తం చేసి, ఆర్డీవోకు రాజాగౌడ్‌కు వినతిపత్రం అందించారు. నాయకులు బండారి పోశెట్టి, తడెం అబ్బయ్య, వెంకటేశ్, శ్రీకాంత్ ఉన్నారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించండి

కమ్మర్‌పల్లి: సత్య శోధక్ సమాజ్ స్ఫూర్తితో నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేందర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని శ్రీభాషిత జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో సత్యశోధక్ సమాజ్ 150వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సదస్సు నిర్వహించారు. నాయకులు సారా సురేష్, అశోక్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవ చేసే వారికి ప్రాధాన్యం ఇవ్వాలి

రుద్రూర్: అమలు కానీ హామీలను ఇస్తూ మభ్య పెట్టే ప్రయత్నం చేసేవారిని నమ్మకుండా నిరంతం ప్రజల మధ్య ఉండి ప్రజాసేవలో నిమగ్నమైన వారికి ప్రాధాన్యం ఇవ్వాలని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు సూచించారు. మండలంలోని సులేమాన్ నగర్ గ్రామంలో మంగళవారం పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎంపీపీ అక్కపల్లి సుజాత నాగేందర్, సర్పంచ్ ఖాదర్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ తోట సంగయ్య, బీఆర్ఎస్ నాయకులు పత్తి లక్ష్మణ్, సంగమేశ్వర రావు, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

స్వగ్రామానికి చేరిన నరేందర్

వర్ని (మోస్రా): మండల కేంద్రానికి చెందిన జూపల్లి నరేందర్ మలేషియాలో ఉద్యోగం లేక ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుండగా బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సురేందర్‌రెడ్డి స్వదేశానికి రప్పించి ఆదుకున్నారు. మంగళవారం మోస్రాలో స్వగ్రామానికి వచ్చిన నరేందర్‌తో సురేందర్‌రెడ్డి కష్ట సుఖాలు తెలుసుకొని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

ఆర్మూర్ అన్ని రంగాల్లో అభివృద్ధి

- సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా
- మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత
- సాక్షి ఫోన్‌ఇన్‌కు విశేష స్పందన



ఫోన్‌ఇన్‌లో పాల్గొన్న పండిత్ వినీత

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పేర్కొన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో సానిటేషన్‌పై మంగళవారం 'సాక్షి ఫోన్ ఇన్' కార్యక్రమంకు విశేష స్పందన లభించింది. ఈసందర్భంగా వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు ఫోన్ ద్వారా చైర్‌పర్సన్‌కు వివరించారు. చైర్‌పర్సన్ సానుకులంగా స్పందించి ప్రతి ఒక్కరి సమస్యను విని, వాటి పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు.

ప్రశ్న: పట్టణంలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలి.
– సాజిద్, జగదీశ్వర్, ఆర్మూర్.

చైర్‌పర్సన్: ఫాగింగ్ చేపట్టి దోమలను నివారిస్తాం.

- మామిడిపల్లిలోని ఆదర్శనగర్‌లో కుక్కల బెడద నివారించాలి. – శ్రావణ్, ఆదర్శనగర్.
- త్వరలో నియంత్రణ చర్యలు చేపడుతాం.
- శ్రీరామ కాలనీలో, గోల్‌బంగ్లా ప్రాంతంలో రోడ్డు గుంతలమయంగా మారింది. – కిరణ్, గోల్‌బంగ్లా. శ్రీనివాస్ శ్రీరామ కాలనీ.
- మరమ్మతులు వెంటనే చేపడుతాం.
- ఆజాద్ మజీద్ సమీపంలో పైప్‌లైన్ పగిలి నీరు రోడ్డుపై పారుతుంది. – ఫజల్, 14వార్డు, ఆర్మూర్.
- పైప్‌లైన్ మరమ్మతులు చేయించి మొరం వేస్తాం.
- రెహ్మమన్ మజీద్ సమీపంలో 11కేవీ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. – పషా, జిరాయత్ నగర్.
- ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడుతాం.
- మున్సిపల్ పరిధిలో ప్లాసిక్ వాడకం నియంత్రించాలి
- త్వరలోనే ఓ బృందాన్ని ఏర్పాటు చేసి ప్లాస్టిక్ విక్రయిస్తున్న వారిపై చర్యలు చేపడుతాం.
- మున్సిపల్ కార్యాలయంలో మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయి. – రాము. ఆర్మూర్.
- మరుగుదొడ్లకు మరమ్మతులు చేస్తున్నాం. త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తాం.
- పట్టణంలోని గోల్‌బంగ్లా ప్రాంతంలో మురికి కాలువలు తీయడం లేదు. – రాజేష్, ఆర్మూర్.
- ఎప్పటికప్పుడు మురికాలువలు శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకుంటాం.

సాక్షి ఫోన్ ఇన్

సమస్యలపై దృష్టిపెడతాం

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ మున్సిపాలిటీలో నెలకొన్న పారిశుధ్య సమస్యలపై మంగళవారం కమిషనర్ ఖమర్ అహ్మద్‌తో నిర్వహించిన సాక్షి ఫోన్– ఇన్ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ప్రజలు ఫోన్ చేసి కమిషనర్‌ను పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతామన్నారు.

ప్రశ్న: గౌడ్స్ కాలనీలో మట్టిరోడ్లు అధ్వానంగా మారాయి.
– తులసిరామ్. గౌడ్స్ కాలనీ.

కమిషనర్: మొరం వేయించి, మరమ్మతులు చేయిస్తున్నాం.

- బెల్లాల్ రోడ్డులోగల పోలీస్ కాలనీలో దోమల బెడద ఎక్కువగా ఉంది. – వీరేషం బాబు. పోలీస్ కాలనీ.
- దోమల మందు పిచికారి చేసి, సమస్యను పరిష్కరిస్తాం.
- శక్కర్‌నగర్ కాలనీలో తాగునీటి పైప్‌లైన్ లీకేజీ అవుతోంది. కాలనీలో మురికి కాలువలు నిర్మించండి. – ఇనాయత్ అలీ. శక్కర్‌నగర్.
- పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు చేయిస్తాము. మురికి కాలువల నిర్మాణానికి చర్యలు చేపడుతాం.
- బైపాస్ రోడ్డులోగల హిందు స్మశాన వాటిక పరిసరాలు చికెన్ వ్యర్థాలతో అధ్వానంగా మారాయి. – సాయికిరణ్‌గౌడ్, ఆచన్‌పల్లి.
- పిచ్చి మొక్కలను తొలగిస్తాము. చికెన్ వ్యర్థాలు వేయకుండా వ్యాపారులతో మాట్లాడుతాం.
- రాకాసీపేట్ కాలనీలో డ్రెయినేజీలు నిర్మించాలి. – తలారి నవీన్, రాకాసీపేట్.
- వార్డులో పర్యటించి, మురికి కాలువల నిర్మాణానికి చర్యలు చేపడుతాం.
- పోలీస్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. – కె.రాము, కోటేశ్వర్‌రావు, సందీప్, ఉపాధ్యాయులు.



ఫోన్‌ఇన్‌లో పాల్గొన్న ఖమర్ అహ్మద్

- కాలనీలో పర్యటించి, సమస్యలు గురిస్తాం. విద్యుత్‌స్తంబాలు, సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.
- శర్కకెనాల్ కాలనీలో కెనాల్ నుంచి నీరు రోడ్డు పైకి వస్తోంది. – ఖలీం, కాలనీ వాసి.
- కెనాల్ నుంచి నీరు బయటకు రాకుండా చర్యలు చేపడుతాం.
- తట్టికోట్ కాలనీలో దోమల బెడద నివారించాలి – నీరడి రవి. తట్టికోట్ కాలని.
- దోమల నివారణకు దోమల మందు పిచికారి చేయిస్తాం.
- ఆచన్‌పల్లి రోడ్డుపై గుంతలతో ఇబ్బందులు పడుతున్నాం. – రాజశేఖర్, పట్టణ వాసి.
- రోడ్లపై గుంతల్లో మొరం వేసి పూడ్చుతాము.
- పోలీస్ కాలనీలో మిషన్ భగీరథ నీటి సరఫరా ఒకే సమయంలో చేయాలి. – కోటేశ్వర్‌రావ్– కాలనీ వాసి.
- మిషన్ భగీరథ నీటి సరఫరా సమయాన్ని సంబంధిత అధికారులతో చర్చించి, సమస్య పరిష్కరిస్తాం.

వినాయకుడికి ప్రత్యేక పూజలు







ఆర్మూర్‌లో కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు.. రుద్రూర్‌లో హోమం నిర్వహిస్తున్న భక్తులు.. బోధన్ సార్వజనిక్ ఉత్సవ కమిటీకి కాంగ్రెస్ నేతల విరాళం

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా మంగళవారం ఆయా మండలాలు, గ్రామాల్లోని వినాయక మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానాలు ఏర్పాటు చేశారు. బోధన్‌లోని శ్రీ సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీకి మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి రూ.51,501లు విరాళం అందించగా, శ్రీచక్రేశ్వర ఆలయంలో పీసీసీ డెలికేట్, మాజీ ఎంపీపీ గంగాశంకర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులకు నగదును అందజేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి పలు గణేశ్ మండపాలను దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పలు మండలాల్లో వినాయకులను శోభాయాత్రగా తీసుకువెళ్లి, స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. భీమునిగుట్ట సార్వజనిక్ గణేష్ శోభయాత్రను భీమునిగుట్ట గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం సాయంత్రం రాకాసీపేట లోని భీమునిగుట్ట గణేష్ మండలిలో వద్ద మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి, ఆర్డీవో రాజేశ్వర్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించి శోభయాత్రను ప్రారంభించారు. బోధన్‌లో పసుపు వాగు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ పరిశీలించారు.







రెంజల్‌లో అన్నదానం నిర్వహిస్తున్న నిర్వాహకులు.. జానకంపేటలో వినాయకుడి శోభాయాత్ర.. భీమునిగుట్ట వద్ద శోభాయాత్రలో ప్రజాప్రతినిధులు

ఓట్ల కోసమే అబద్ధపు హామీలు

- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బాల్కొండ: ఓట్లు దండుకోవడం కోసమే కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలను ప్రకటిస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం రూ.14.10కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. పోచంపాడ్‌లో గజమాలతో సత్కరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులు, ప్రజల సంక్షేమం కోసం ఆలోచన చేసే ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. ఎంపీపీలు సామ పద్మ, సుకన్య, జెడ్పీటీసీలు బద్దం నర్సవ్వ, తలారి గంగాధర్, వైస్ ఎంపీపీలు ఆకుల చిన్న రాజన్న, సరస్వతి, డీసీసీబీ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, ఎస్సారెస్పీ ఎస్ఈ శ్రీనివాస్, ఈఈ చక్రపాణి, ముస్కు భూమేశ్వర్, శేఖర్‌రెడ్డి, అరుణ, కోటాపాటి నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, పాల్గొన్న బీఆర్ఎస్ నేతుల

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి





బోధన్‌లో నివాళులు అర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు.. నందిపేట మండలకేంద్రంలో..



నవీపేటలో..



కోటగిరిలో..

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బోధన్, బాల్కొండ నియోజకవర్గాల్లో మంగళవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ మండలాలు, గ్రామాల్లో ఐలమ్మ విగ్రహం, చిత్రపటాలకు రజక సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు ప్రజాసంఘాల నేతలు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అలాగే పలు గ్రామాల్లో నూతనంగా ఐలమ్మ విగ్రహాలను ఆవిష్కరించారు. పలుచోట్ల ఐలమ్మ విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఐలమ్మ పోరాటాలను కొనియాడారు.

సంక్షిప్తం

అఖిలేష్ యాదవ్‌ను కలిసిన గోర్త రాజేందర్

ఆర్మూర్: ఆర్మూర్ నియెజకవర్గ కాంగ్రెస్ నాయకుడు గోర్త రాజేందర్ మంగళవారం లక్నోలో ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్‌ను మార్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో ఆర్మూర్‌లో నిర్వహించబోయే బీసీల మహా గర్జన సభకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఆయనను రాజేందర్ కోరారు.

హైమాస్ట్ లైట్ల ప్రారంభం

దొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని నూత్‌పల్లిలో హైమాస్ట్ లైట్లను మంగళవారం జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ప్రారంభించారు. సర్పంచ్ కూనింటి రవి, బంగారు సాయరెడ్డి, విఠల్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ప్రణీత్, శివకాంత్‌రెడ్డి ఇటీవల నిర్వహించిన మండలస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ చూపి, జిల్లాస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎండీ మహ్మద్ మీనాజ్ తెలిపారు. మంగళవారం ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

పెర్కిట్(ఆర్మూర్): ఎస్సెస్సీ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి పెర్కిట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలవిద్యార్థులకు మంగళవారం పట్టణానికి చెందిన మహేందర్‌రెడ్డి రూ.10వేల చొప్పు నగదు పారితోషకం అందజేశారు. కౌన్సిలర్ అలీ, గడ్డం నారాయణ రెడ్డి, నరేష్, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దండిగుట్ట గ్రామ సమావేశం

రెంజల్(బోధన్): మండలంలోని దండిగుట్టలో మంగళవారం సర్పంచ్ ముళ్లపూడి శ్రీదేవి అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సభ్యులు గ్రామంలోని సమస్యలను కార్యదర్శి దృష్టికి తీసుకవచ్చారు. పలు అంశాలపై చర్చించి, తీర్మానం చేశారు. ఉప సర్పంచ్ జగదీశ్, వార్డు సభ్యులు ఉన్నారు.

రోడ్లపై గుంతల పూడ్చివేత

రెంజల్(బోధన్): రెంజల్ గ్రామంలోని రోడ్లపై ఉన్న గుంతలను గ్రామ పంచాయతీ అధ్వర్యంలో మంగళవారం పూడ్చి వేయించారు. సర్పంచ్ మర్ల రమేశ్ కుమార్, ఎంపీడీవో శకర్, ఎంపీవో గౌస్, తదితరులు ఉన్నారు.

స్పీకర్‌కు సన్మానం

వర్ని: చందూర్‌లో రెడ్డి సంఘం నిర్మాణానికి రూ.30 లక్షలు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మంజూరు చేశారు. మంగళవారం సంఘ నాయకులు స్పీకర్‌ను కలిసి సన్మానించారు. సర్పంచ్ కర్లం సాయి రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొలువులు సాధించిన విద్యార్థులకు..

పెర్కిట్(ఆర్మూర్): ప్రభుత్వ కొలువులు సాధించిన సిరికొండ మండలం తూంపల్లి విద్యార్థులను మంగళవారం ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని విజయ్ హైస్కూల్‌లో హకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నియామకం

వర్ని: జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కార్యదర్శిగా కోకల్‌దాస్ తండాకు చెందిన గబ్బర్ సింగ్ నియమితులయ్యారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని జిల్లా ఓబీసీ అధ్యక్షుడు రాజా నరేందర్‌గౌడ్ ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి పోటీల్లో ప్రతిభ

బాల్కొండ: ముప్కాల్‌లోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ఉమ్మడి బాల్కొండ అంతర్ పాఠశాల మండల స్థాయి క్రీడల్లో సత్తాచాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థి అనన్య వెండి పతకాన్ని సాధించినట్లు ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్ తెలిపారు.

ఘనంగా మాజీ ప్రభుత్వ విప్ జన్మదినం



కమ్మర్‌పల్లి/బాల్కొండ: కమ్మర్‌పల్లి, బాల్కొండ, ముప్కాల్ మండల కేంద్రాల్లో మంగళవారం మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలను మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. నాయకులు సుంకెట రవి, తిప్పిరెడ్డి శ్రీనివాస్, సింగిరెడ్డి శేఖర్, నిమ్మ రాజేంద్రప్రసాద్, బుచ్చిమల్లయ్య, శంకర్, వెంకటేశ్, ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లర్నింగ్ లైసెన్స్‌ల అందజేత..

బాల్కొండ: మెండోరా మండల కేంద్రానికి చెందిన యువతకు మంగళవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి లర్నింగ్ లైసెన్స్‌లను అందజేశారు. ఎంపీపీ సుకన్య, జెడ్పీటీసీ గంగాధర్, సర్పంచ్ మచ్చర్ల లక్ష్మీ, ఉప సర్పంచ్ రాజారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

స్పీకర్‌కు మద్దతుగా తీర్మానం

కోటగిరి(రుద్రూర్): కోటగిరికి చెందిన నాయీ బ్రహ్మణ సంఘం, రజక సంఘం సభ్యులు మంగళవారం బాన్సువాడ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డికి మద్దతు ప్రకటించారు. కోటగిరికి వచ్చిన స్పీకర్ పోచారంకు వారు తీర్మాన ప్రతులను అందచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పత్తి లక్ష్మణ్ , సింగిల్ విండో చైర్మన్ కూచి సిద్దు తదితరులు ఉన్నారు.

ఆశ వర్కర్లకు రూ.18వేల వేతనం ఇవ్వాలి



మాక్లూర్/వర్ని/కమ్మర్‌పల్లి: తమకు నెలవారి వేతనం రూ.18వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశ వర్కర్లు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మాక్లూర్, వర్ని, కమ్మర్‌పల్లిలో మంగళవారం సమ్మె నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం వినతిపత్రాలను ఆయా మండలాల అధికారులకు అందించారు. ఆశ వర్కర్ల యూనియన్ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	అష్ట దిగ్బంధనం – 1.00 ; ఖుషి – 3.55 సప్త సాగరాలు దాటి – 7.20 7/జీ బృందావన కాలనీ – 10.25
స్క్రీన్-2 –	మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి –10.00, 1.10, 4.20, 7.30, 10.40
స్క్రీన్-3 –	7/జీ బృందావన కాలనీ – 01.10 మట్టి కథ – 4.40 ; ఛీటర్ – 10.00 మార్క్ ఆంథోని – 6.50
స్క్రీన్-4 –	జవాన్(తెలుగు)– 11.00, 2.35, జవాన్(హిందీ)– 6.10, 9.45

పలు గ్రామాల్లో సొసైటీ మహాజన సభలు

ఎడపల్లి(బోధన్): ఎడపల్లి, జైతాపూర్ గ్రామాల్లో మంగళవారం సొసైటీ సింగిల్ విండో మహాజన సభలు నిర్వహించారు. ఎడపల్లిలో సింగిల్ విండో చైర్మన్ పాల మల్కారెడ్డి, జైతాపూర్ లో విండో చైర్మన్ సత్యనారాయణ అధ్యక్షతన సభలు ఏర్పాటు చేయగా, సింగిల్ విండోల లావాదేవీలు, లాభనష్టాలపై నివేదికను రైతులకు వివరించారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజిత యాదవ్ మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాలను ముందుగానే ఏర్పాటు చేసే విధంగా అధికారుల దృష్టికి తీసుకొస్తామన్నారు. .

నవీపేట మండలంలో..

నవీపేట: మండలంలోని ఫకీరాబాద్ గ్రామంలో మంగళవారం నాగేపూర్ సొసైటీ మహాజనసభ నిర్వహించారు. సొసైటీ చైర్మన్ శైలేష్‌కుమార్ ఈసందర్భంగా మాట్లాడుతూ.. పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. సొసైటీ వైస్ చైర్మన్ సత్యంరెడ్డి, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎడపల్లి సొసైటీ సమావేశంలో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ మల్కారెడ్డి

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

దొంకేశ్వర్(ఆర్మూర్)/ఆర్మూర్‌టౌన్/బోధన్/నవీపేట/వర్ని/బాల్కొండ/రుద్రూర్: తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో వారు చేపట్టిన సమ్మె 16వ రోజు మంగళవారం కొనసాగింది. ఈసందర్భంగా వారు పలు గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి, నిరసన తెలిపారు. అలాగే ర్యాలీలు, రాస్తారోకో, మానవహారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తమ సమస్యలను ప్రజలకు వివరించారు. అంగన్‌వాడీల సమ్మెకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు.

కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి

వేల్పూర్: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కార్యకర్తలంతా కలసికట్టుగా కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి కోరారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన కార్యవర్గాన్ని నియమించిన బాల్కొండ ఇన్‌చార్జి ఈరవత్రి అనిల్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు నీరడిభాగ్య, గౌరాయి నరేందర్, మోహన్, భగవాన్‌దాస్, గంగారెడ్డి, రాము, భాజన్న పాల్గొన్నారు.